# ఇదేం బుద్ధి?

## మురాల ఇందిరా రఘు




"ఆఖరిసారి సినిమాకి వెళదామని అడిగాను. కాని ఆ చిన్న కోర్కె కూడా తీర్చలేదు సుమతీ నీవు" శ్రీహరిరావు వీడ్కోలు చెప్పే సందర్భంలో అన్నాడు.

"ముందు వచ్చే కాలంలో సినిమాలే కాదు, అన్నీ కలిపి చూడవచ్చులెండి. విచారపడకండి" శ్రీహరి కళ్ళల్లోకి చూస్తూ "టాటా" చెప్పింది వైజాగ్ ప్లాట్‌ఫారంమీద సుమతి.



ఇద్దరు ఆంధ్రా యూనివర్సిటీలో యం. ఏ పూర్తిచేశారు.

ఎవరి యిండ్లకు వారు వెళ్ళేటప్పుడు వియోగంలో వున్న ఘట్టంలో చివరిసారిగా సుమతి అన్న మాటలవి.

"మరి త్వరలో మన పెళ్ళి ఏర్పాటుచేస్తావా?" శ్రీహరి ప్రశ్న. "అది వీలుపడదండీ! మీరు పెద్ద వుద్యోగంలో చేరాలి అప్పుడే మా నాన్నగారు మన పెండ్లికి ఒప్పుకుంటారు" దానికి హంసపాదు పెట్టింది సుమతి.

ఆ మాట వినంగానే శ్రీహరి గుండె గుభేలు మంది. "ఈరోజుల్లో అంత పెద్ద వుద్యోగం రావటం మాటలా!" అనుమానం వెంటాడింది.

సుమతి, తాను చీకటి పడేవరకు పార్కులో వుండి ఒకరినొకరు గడిపిన క్షణాలు, సినిమాలో ఒకరి ప్రక్కన ఒకరు కూర్చుని ముఖంలో ముఖం పెట్టుకొని మాట్లాడిన సంఘటనలు గుర్తుకు వస్తే, ఎంత మధురమైన క్షణాలైనా అవి బాధాకరంగా అనిపించేవి శ్రీహరికి.

చదువు పూర్తి అయి, నాల్గు సంవత్సరాలు గడిచినా శ్రీహరికి వుద్యోగం దొరకలేదు. ఏదైనా దొరుకుతుందని హైదరాబాద్ వెళ్ళాడు.

సుమతి తల్లితండ్రులు కూడా హైదరాబాద్ లోనే వుంటున్నారు. కాని లెటర్లు వ్రాయటానికి గాని, కలుసుకోడానికి గాని వీలులేదని సుమతి వ్రాసింది. తల్లిదండ్రులు ఆమెను అంత కట్టుడిలో పెట్టినట్లు వ్రాసింది.

కొంతకాలం గడిచిన తరువాత, ఒక బీద కుటుంబం సంబంధించిన అమ్మాయిని, చాలా అందమైన ఆమెను పెళ్ళి చేసుకున్నాడు శ్రీహరి.

"ఎంతోమందికి నేను నచ్చాను. కాని, మా నాన్న యిచ్చే కట్నం నచ్చలేదని ఎంతోమంది తిరిగి వెళ్ళిపోయారు. మీరు నా పాలిట దైవంలా నిలిచారు" మొదటిరాత్రి సుగుణ, శ్రీహరికి కృతజ్ఞత చెప్పింది.

"అదేమిటి సుగుణా! డబ్బు తింటామా? మనకున్న చిన్న వుద్యోగం చాలు. మనం హాయిగా బ్రతకవచ్చు" శ్రీహరి సుగుణను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు.

"డబ్బే దైవం అనే యీరోజుల్లో మీలాంటి సహృదయులు దొరకటం నా అదృష్టమండీ" అతని కౌగిలిలోని వెచ్చదనానికి కరిగిపోతూ అంది సుగుణ.

అలా వారి జీవితం కొంతకాలం హాయిగా గడిచింది.

"సుగుణా! నేను ఆఫీసు పనిమీద బొంబాయి వెళుతున్నాను. మా బాస్‌ని భోజనానికి పిలిచాను. నా ప్రమోషను విషయం అతని చేతుల్లో వుంది. మరి నేను వెళ్ళకతప్పదు. డిన్నరు కేన్సిల్ అంటే అతను అపార్థం చేసుకుంటాడు. నీవు ఎలా అయినా మేనేజ్ చేయాలి" అన్నాడు శ్రీహరి.

"అయ్యో! అదెలా వీలుపడుతుందండీ. పరాయి మగవాడిని భోజనానికి పిలిచి, మీరు లేకపోతే ఎలాగండీ! ఏమీ పరవాలేదు. మీరు యింట్లో వున్న రోజు పిలవండి," సుగుణ మొండిగా అంది.

"అది సాధ్యం కాదు సుగుణా! మా బాస్ అసలే బ్రహ్మచారి. అతను అపార్థం చేసుకుంటే నా ప్రమోషను ఎగిరిపోతుంది." శ్రీహరి విషయం చెప్పాడు

"వీల్లేదండీ! నేను ఏర్పాటు చేయలేను" మొండిగా అంది సుగుణ.

"తప్పదు సుగుణా! ఈ రోజుల్లో ప్రమోషను రావాలంటే చాలా కష్టమైన పని. పై అధికారిని

# డాక్టర్ సలహాలు

కె. — లక్సెట్టిపేట

నేను సుమారు 10 సం॥ల క్రితం వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాను. క్రమేణా సంభోగములో తృప్తి వుండటము లేదు.

స్త్రీకిగాని, పురుషునికిగాని సుఖవ్యాధి అనేది జబ్బున్న వ్యక్తితో సంభోగిస్తేనే వస్తుందా ? లేక ఆ జబ్బు ఇంకా ఏ విధంగానైనా వచ్చే అవకాశ మున్నదా ?

★ వేసెక్టమీ ఆపరేషన్‌కీ సంభోగ శక్తికీ సంబంధం లేదనే చెప్పవలసి ఉన్నది.

మామూలుగా వయస్సు పైబడే కొద్దీ సంభోగ శక్తి తగ్గుతుందని అందరికీ తెలిసిందే! అలా తగ్గటానికీ ఆపరేషన్‌కీ సంబంధం ఉండదు.

సుఖవ్యాధులు ఉన్నవారితో సంభోగిస్తేనే తప్ప ఇతరత్రా సుఖరోగాలు రావటానికి అవకాశం లేదు. (చేతులకిగాని శరీరంలోని ఇతర భాగాలలో పగుళ్ళు ఉండి ఆ భాగాలు సుఖరోగం ఉన్న భాగంతో కలుస్తే తప్ప)

సి. జి. — శ్రీకాళహస్తి

నా వయస్సు 25 సంవత్సరములు. నాకు ఒక సంవత్సరము నుండి మలమూత్ర విసర్జనము చేయునపుడు మూత్రముతోపాటు తెల్లని ద్రవము పడుచున్నది. ఇలా ఎందుకు జరుగుతుంది ? దీనికి నివారణోపాయము తెలుప ప్రార్థన ?

★ ఈ వయస్సులో దాదాపు ఇది సహజం అనే చెప్పాలి. వయస్సుతోబాటుగా ప్రకృతిసిద్ధంగా ఏర్పడే మార్పులవల్ల, కోరికలవల్ల సెక్స్ గ్రంధులు ఈ వయసులో ఎక్కువగా పనిచేయటం జరుగుతుంది. ఆ సమయంలో సెమినల్ ఫ్లూయిడ్ ఉత్పత్తి అధికం అవుతుంది. ఒక నిర్ణీత ప్రమాణాని కన్నా అధికంగా ఉత్పత్తి అయిన ద్రవం మామూలు మార్గంలో బహిర్గతమవటం సహజం. మలబద్ధకం మొదలయిన లక్షణాలు ఉన్న వారిలో ఈ లక్షణం ఇంకా ఎక్కువగా ఉంటుంది. కొందరికి మాత్రం గొనోరియా రోగంవల్ల మూత్రంలో తెల్లని చీము కారటం జరుగుతుంది.

డి. వి. ఆర్. — నిజామాబాద్

నా వయస్సు 18 సంవత్సరములు. ఛాతి, తొడలు బాగుగానే లావుగా వుంటాయి. చేతులు సన్నంగా వుంటాయి. కుడిచేయి కన్నా ఎడమ చేయి సన్నముగ వున్నది. ఎత్తు నా వయస్సుకి సరిపోయేలా వున్నదని నా నమ్మకము. చేతులు లావుగా అవ్వాలంటే ఏమి చెయ్యాలి ?

★ మామూలు పనులన్నీ కుడిచేతో చేసుకు పోయేవారికి కుడిచేయి కన్నా ఎడమచేయి కొద్దిగా సన్నగా ఉండటం మామూలే! కాని పెద్దగా వ్యత్యాసం ఉండకూడదు.

మామూలుగా వ్యాయామం కొద్దిమాత్రంగానైనా ప్రతిరోజూ చేయటం అవసరం. "పుల్ — అప్స్" బుల్‌వర్కర్ మొదలయిన వ్యాయామాల వల్ల చేతులు దృఢంగా అయ్యే అవకాశం ఉంటుంది. అయితే ఈ వ్యాయామాలని క్రమ బద్ధంగా ప్రతిరోజూ చేయవలసి ఉంటుంది. కొన్నిరోజులు చేసి వదలివేయటంవల్ల ఫలితం ఉండదు.

— డా॥ కె. వెంకటేశ్వరరావు

---

అసంతృప్తి పరచటం మంచిదికాదు" అని వెళ్ళిపోయాడు శ్రీహరి.

కొన్నాళ్ళల్లోనే శ్రీహరికి ప్రమోషను వచ్చింది. పెద్ద అధికారిహోదాలో వున్న శ్రీహరి పటాటోపంగా వెళ్ళి సుమతిని కలిసాడు.

'సుమతీ! నేను యిప్పుడు ఒక బ్రాంచి మేనేజరిని, పెద్ద జీతం — ఇక ధైర్యంగా మీ నాన్నకి మన పెండ్లి విషయం చెప్పొచ్చు" శ్రీహరి ఆనందాన్ని పట్టలేకుండా అన్నాడు.

"మీకింత పెద్ద వుద్యోగం ఎలా వచ్చిందండీ!" సుమతి ఆశ్చర్యంగా అడిగింది.

"ఏముంది నీకు తెలుసుగా ఈ రోజులలో ఏ పని కావాలన్నా ఉత్తరం అంటే సిఫార్సు కావాలి. దానితోపాటే "దక్షిణం" కావాలి. అంటే డబ్బు పెట్టాలి! ఈ రెండిటిని మించినది మరొక దిక్కు వుంది. అదే ఆడదిక్కు. ఆడదాన్ని ప్రయోగిస్తే, పాసుపతం ప్రయోగించినట్లే" విజయగర్వంతో నవ్వాడు శ్రీహరి.

"మీరు దేన్ని ప్రయోగించినట్లు" సుమతి ఆత్రుతగా అడిగింది.

"అది తరువాత చెబుతానుగాని, మన పెండ్లి విషయం ఏమిటి చెప్పు" తొందరపడ్డాడు.

"మీకు పెండ్లి అయిందని విన్నాను" సుమతి చిన్నగా అంది.

"ఆఁ ఏమి పెండ్లిలే! కట్నాలు యివ్వలేకపోతే పీటలమీద చెడిపోయిన పెండ్లి తాలుకు అమ్మాయిని చేసుకున్నాను. ఆ అమ్మాయికి ఇరవయ్యో, పాతికవేలో డబ్బు పారవేస్తాను" చిన్న విషయంగా చెప్పాడు శ్రీహరి.

సుమతి భయంతో కంపించిపోయింది.

"అంటే, చేసుకున్న భార్యను నా ఆస్తికోసం ఆశపడి, ఇరవయ్‌వేలుగాని, పాతికవేలుగాని యిచ్చి వదిలించుకుంటావన్నమాట" అతనివంక చిన్న భావంతో చూస్తూ అడిగింది.

"ఆమె ఒక రాత్రి మా బాస్‌తో కాపురం చేసింది" శ్రీహరి వున్న విషయం వివరించాడు.

"ఎలా చెప్పగలవు?" లాయరులా అడిగింది సుమతి.

"నాకు ప్రమోషను రావటమే దానికి నిదర్శనం" చిరునవ్వుతో చెప్పాడు శ్రీహరి.

"శ్రీహరి! నీ నీచమైన డబ్బుదాహానికి యిక స్వస్తి చెప్పాలి. నీ పేరులోనే వుంది, నీవు డబ్బు హరించేవాడివని. ఇకనైనా నీ ప్రవర్తన మార్చుకో" సుమతి కఠినంగా శాశించింది.

"సుమీ! నేను తలుచుకుంటే నిన్ను కొనగలను నీవు నీ ఆస్తిని చూసి గర్వపడవద్దు" అన్నాడు శ్రీహరి.

"ఇక ఆపు శ్రీహరీ! ఇప్పుడు నేను తలుచుకుంటే నీ వుద్యోగం ఎగిరిపోతుంది. బజారులో బికారివి కాగలవు బుద్ధిగా నీ భార్య సుగుణను జాగ్రత్తగా చూసుకో, ఆమె నీ పాలిట దేవత" సుమతి సుభాషితం చెప్పింది.

"నీవు చేసుకున్నా చేసుకోకపోయినా సుగుణకు విడాకులివ్వక తప్పదు. ఆమె మా బాస్‌తో ఒకరాత్రి గడిపింది," విషయం వివరంగా చెప్పాడు శ్రీహరి.

"అది నిజం కాదు. ఆమెను పణంగా పెట్టుకుని ప్రమోషను సంపాదించాలని నీవు ఆ రాత్రి బొంబాయి ప్రయాణం పెట్టుకున్నావు. ఆ నీచమైన పని చేయలేక సుగుణ నా దగ్గరకు వచ్చి భోరున ఏడ్చింది. నీ భార్య నా చిన్ననాటి స్నేహితురాలు. అందుకు నేను కొంత సహాయం చేయాల్సి వచ్చింది. నీ బాస్ నాక్కాబోయే భర్త 'రజనీగంధ్' సోదరుడు రాజ్‌పాల్. వెంటనే విషయం తెలుసుకున్నాం. మేము అడ్డుపడ్డాం. తన కాపురం నిలపమని నీ భార్య సుగుణ ఏడ్చింది. నీ నీచమైన ప్రవృత్తి తెలిసికూడా, ఆమెను కనికరించి జాలితో నీకు ప్రమోషను యిప్పించాము. అంతే గాని నీ భార్యను తార్చటం మూలంగా వచ్చిన ప్రమోషను కాదు. ఇప్పుడు తెలుసుకో నీ భార్య దేవతో, దయ్యమో — ఆమెను వదిలిన మరుక్షణం నీవు బజారులో వుంటావు" — సుమతి ఆవేదనతో కూడిన గొంతుతో జరిగిన విషయం చెప్పింది.

"సుగుణ సుమతి చిన్ననాటి స్నేహితురాలు— చెడిపో. మనిషి" తనలో తాను గొణుక్కున్నాడు శ్రీహరి.

"ఇక మీరు వెళ్ళవచ్చు. సుగుణతో కలిసి ఎప్పుడైనాసరే మీరు రావచ్చు. తప్పు చేయటంకన్నా పశ్చాత్తాపం, దానవుణ్ణి మానవునిగా చేస్తుంది" సుమతి చెప్పింది.

తన స్వార్థంకొరకు మానవుడు పలుకుబడిని, డబ్బునేగాక ఆయిన ఆడదాన్ని కూడా పణంగా పెట్టటంలో ఎంత నీచత్వం వుందోననే ఆలోచన రాగానే శ్రీహరికి, ఒక్కసారిగా తలతిరిగినట్లు అనిపించింది. కొన్ని క్షణాలు ఏమీ కనిపించలేదు.

* * *

"సుగుణా! నీకు సుమతి, రాజ్‌పాల్ తెలుసా?" శ్రీహరి కళ్ళు ఎర్రచేసి యిల్లు అదిరిపడేటట్లు అరిచాడు.

"తెలుసు. కాని, నేను కాని పని ఏమి చేయలేదు." ధైర్యంగా సమాధానం చెప్పింది సుగుణ.

"వారినిద్దరిని అడ్డుపెట్టుకుని, నాటకమాడి నాకు ప్రమోషను యిప్పించావా? లేదా!" తుఫాను పురుములా అరిచాడు.

"చేశాను. అది మన యిద్దరి క్షేమం కోరే చేశాను. మీరు నిదానంగా ఆలోచిస్తే బోధపడుతుంది." ప్రశాంతమైన కంఠంతో సుగుణ సమాధానం చెప్పింది.

"లేదు సుగుణా! నిజంగా మన యిద్దరి క్షేమంకోరే చేశావు. నన్ను ఒక మనిషిగా తీర్చిదిద్దావు. నన్ను క్షమించగలవా?" కోపం నటించలేక, ఆపుకోలేని కన్నీటితో ఆమెను తన కౌగిలిలోకి తీసుకున్నాడు.

"పోనీలెండి, మనం సుఖజీవనం చేయటానికి ఆ దైవం కరుణించింది" ఆమె అతని హృదయం మీద వాలిపోయింది.